www.manaveluguepaper.in

# మన వెలుగు

తెలుగు దినపత్రిక | ప్రతి అక్షరం జనం కోసం

www.manaveluguepaper.in


సంపుటి:1 సంచిక:226 | శనివారం 18-4-2026 | పేజీలు:4 | వెల:3

## పెరుగుతున్న ఊపిరితిత్తుల మరియు వంశపారంపర్య క్యాన్సర్ల ముప్పు




3లో..

# మోదీ సర్కారుకు భారీ షాక్




భారత రాజ్యాంగాన్ని సవరించే బిల్లును పరిగణనలోకి తీసుకోవాలన్నది ఇక్కడ ప్రశ్న. సవరణలకు లోబడి, ఓట్ల విభజన ఈ విధంగా ఉంది. అనుకూలం (అవును) - 298, వ్యతిరేకం (కాదు) - 230 రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 నిబంధనల ప్రకారం, సభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో మెజారిటీ, సభకు హాజరై ఓటు వేసిన సభ్యులలో కనీసం మూడింట రెండొంతుల మెజారిటీ ఈ తీర్మానానికి రానందున ఇది ఆమోదం పొందలేదు. కాబట్టి, ఈ రాజ్యాంగ సవరణ బిల్లుపై తదుపరి చర్యలు కొనసాగించడం సాధ్యం కాదు. అందువల్ల, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు 2026, డీలిమిటేషన్ (పునర్విభజన) బిల్లు 2026 కి సంబంధించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా,

## లోక్‌సభలో వీగిపోయిన మహిళా, డీలిమిటేషన్ బిల్లులు

### 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం

### అనుకూలంగా 298.. వ్యతిరేకంగా 230 ఓట్లు

- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- మెజారిటీ అవసరమైన 326 ఓట్లను సాధించలేకపోయిన ఎన్డీఏ
- మిగతా రెండు బిల్లులు వెనక్కి తీసుకున్నట్లు
- ప్రకటించిన కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండియా కూటమి





### దేశ చరిత్రలో మైలురాయి

- రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రతిపక్షాల ఐక్యత
- ఇందుకు సహకరించిన విపక్ష నేతలకు కృతజ్ఞతలు
- ఇది జాతీయ విపత్తును నివారించిన రోజు
- రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై సీఎం రేవంత్

2లో..

న్యూఢిల్లీ :మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మూడొంతుల మెజార్టీని సాధించలేక పోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం మిగతా 2లో..

## ఇది ముమ్మాటికీ మహిళాబిల్లు కాదు

- 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి
- లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
- ప్రస్తుత బిల్లు మహిళా సాధికారత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య: రాహుల్
- ఈ పద్ధతిలో మహిళా బిల్లును పెట్టడాన్ని వ్యతిరేకించాం: ప్రియాంక
- ఈ విజయం కేవలం ట్రైలర్ మాత్రమే : సీఎం స్టాలిన్

### కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు

- పార్లమెంటులో ఎన్‌డీఏ నేతల సమావేశంలో నిర్ణయం
- లోక్‌సభలో అత్యంత విచిత్రమైన దృశ్యం ఆవిష్కృతం : అమిత్ షా
- విపక్షాల తీరుపై పార్లమెంట్ ప్రాంగణంలో మహిళా ఎంపీల ఆందోళన

### 4.30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్

# సేకరించండి

- 5 శాతం నూకతో బాయిల్డ్ రైస్ సరఫరాకు సిద్ధం
- పాత బకాయిలు రూ.1,468.96 కోట్లు విడుదల చేయండి
- పోషకాహార బియ్యం పంపిణీని పునఃప్రారంభించండి
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ వినతి



ఢిల్లీ :యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి జోషిని ఆయన నివాసంలో సీఎం, రాష్ట్ర మంత్రి శుక్రవారం ఉదయం కలిశారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. తెలంగాణలో పండే యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో యాసంగి మిగతా 2లో..

# హమ్మయ్య.. హర్మూజ్ తెరుచుకుంది

### జలసంధి గుండా ప్రకటన నౌకల రాకపోకలకు ఇరాన్ లైన్‌క్లియర్ పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం




#### ఇరాన్ నిర్ణయంతో దిగొచ్చిన చమురు ధరలు

టెహ్రాన్ :పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ ప్రకటించింది. అన్ని వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతించనున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. లెబనాన్‌తో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఇరాన్ నుంచి ఈ ప్రకటన వెలువడింది. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగనున్నాయని తెలిపారు. ఇరాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.

**పడిపోయిన ముడిచమురు ధరలు**

ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది. ఇరాన్ ప్రకటనతో అమెరికా స్టాక్ మార్కెట్ దూసుకెళ్తోంది. డౌజోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ సూచీ 1 శాతం పెరగ్గా.. ఎస్అండ్‌పీ 500 సూచీ 0.7 శాతం పుంజుకొంది. నాస్‌డాక్ కాంపోజిట్ ఒక శాతం మేర లాభపడింది. భారత్ స్టాక్ మార్కెట్‌ను ప్రతిఫలించే గిఫ్ట్ నిఫ్టీ (ఫ్యూచర్స్) సైతం దాదాపు 300 పాయింట్లు మేర లాభంతో 24,700 పాయింట్ల ఎగువన ట్రేడవుతోంది.



## ఇరాన్‌తో యుద్ధంలో త్వరలోనే విజయం సాధిస్తాం

ఇప్పటివరకు 9 యుద్ధాలు ఆపాను : ట్రంప్

న్యూయార్క్ :ఇరాన్‌తో యుద్ధం విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో రెండు నెలలే యుద్ధం చేశామని అన్నారు. అమెరికా చేసిన ఇతర యుద్ధాలు 18 ఏళ్లు, నాలుగేళ్లు కొనసాగాయని తెలిపారు. తాజా యుద్ధంలో తాము మిగతా 2లో..

## కాళేశ్వరంపై ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశ్యం లేదు

- ఎన్డీఎస్ఏ చైర్మన్ జైన్‌తో చర్చించాం
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సీఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేష నల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చే లోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం మిగతా 2లో..



### కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ

- ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలి
- మే 30 లోగా పరిశీలనలు పూర్తిచేయాలని ఆదేశం

2లో..

### తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

లోయలో పడ్డ వ్యాన్.. పదిమంది మృతి

### రాహుల్ ద్వంద్వ పౌరసత్వం.. కేసు నమోదు చేయండి

అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు

### ఇండోనేసియాలో హెలికాప్టర్ కుప్పకూలి..

8 మంది మృతి

### రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా మరోసారి హరివంశ్

వివరాలు 2వ పేజీలో..

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

- కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం
- లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం
- మంత్రి పొన్నం లేఖపై డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టీకరణ
- తేజస్వీ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీరియస్
- ఢిల్లీలో ఫిర్యాదు చేసిన మాజీమంత్రి శ్రీనివాసగౌడ్
- పార్లమెంట్ ఎదుట ఎంపీల నిరసన



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ ఎవ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ మిగతా 2లో..

## మా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దు

- పాకిస్తాన్‌కు భారత్ హెచ్చరిక
- భారత్, పాక్ పోటాపోటీగా
- ఆయుధ పరీక్షలు.. నోటమ్‌లు జారీ



న్యూఢిల్లీ :భారత అంతర్గత వ్యవహారాల్లో బయటివారు జోక్యం చేసుకోవద్దని విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను హెచ్చరించింది. డీలిమిటేషన్ బిల్లు పై పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలను తోసిపుచ్చింది. దేశానికి సంబంధించిన అంతర్గత విషయాల్లో చొరబడేందుకు చేసే యత్నాలను భారత్ ఎన్నటికీ సహించబోదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ పేర్కొన్నారు. దేశంలోని పరిపాలనా, శాసనపరమైన ప్రక్రియలకు సంబంధించిన నిర్ణయాలు సార్వభౌమత్వానికి సంబంధించిన విషయాలని.. వీటిలో ఇతర దేశాల జోక్యాన్ని సహించబోమన్నారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు ఎన్నికల సంఘానికి అధికారం కల్పించే ఒక నిబంధన డీలిమిటేషన్ బిల్లు 2026లో ఉంది. ఈ నిబంధనపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్ ప్రవేశపెట్టిన ఈ డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబీ పేర్కొన్నారు.

**భారత్, పాక్ పోటాపోటీగా ఆయుధ పరీక్షలు: నోటమ్‌లు జారీ**

క్షిపణుల ప్రయోగాలు చేపట్టనున్న నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌లు ఒకేసారి నోటమ్‌లు జారీ చేశాయి. ఈ క్రమంలో అరేబియా సముద్రంలో పోటాపోటీగా ఇరుదేశాలు క్షిపణుల విన్యాసాలు జరపనున్నట్టు తెలుస్తోంది. మిగతా 2లో..

## సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

- విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి
- సింఎండితో చర్చలకు ఆదేశించిన డిప్యూటీ సీఎం

హైదరాబాద్ : ట్రాన్స్కో సీఎండితో మా సమస్యల పై చర్చించేందుకు డిప్యూటీ సీఎం ఆదేశించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఆర్టిజన్ల జేఏసీ నాయకులు డిప్యూటీ సీఎంతో సమావేశమయ్యారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చలకు అనుమతించిన డిప్యూటీ సీఎంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆర్టిజన్ల జేఏసీ కన్వీనర్ సాయిలు ప్రకటించారు. ఉద్యోగులు ప్రజలను మెప్పించే పనులు చేయాలి, సమ్మెపై బ్యాన్ ఉన్నదని తెలిసి, వేసవిలో విద్యుత్తు డిమాండ్ పీక్ స్థాయిలో ఉంటుంది ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరైనది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు. చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని మిగతా 2లో..

manaveluguepaper.in GSTIN: 36AZCPN8662J2ZU
మన వెలుగు
తెలుగు దినపత్రిక ప్రతి అక్షరం జనం కోసం
www.manaveluguepaper.in YouTube



# ఇరాన్‌తోతో యుద్ధంలో త్వరలోనే విజయం సాధిస్తాం

త్వరలోనే విజయం సాధించనున్నట్లు వెల్లడించారు. ఇరాన్‌పై సైనిక చర్యకు దిగకపోయుంటే.. చెడు పరిణామాలు చోటుచేసుకొనేవన్నారు. ఇక, ఇరాన్‌లో త్వరలో కీలక పరిణామాలు చోటుచేసుకోవచ్చని ట్రంప్ పేర్కొన్నారు. చమురు ధరల గురించి ప్రస్తావిస్తూ.. రానున్న వారం రోజుల్లో ఏం జరుగుతుందో చూద్దాం అని అన్నారు. అమెరికా- ఇరాన్ మధ్య కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించాలా, వద్దా అనే దానిపై ఇంకా స్పష్టత లేదన్నారు. టెహ్రాన్ తమతో ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రస్తుతం తాము ఆ విషయం పైనే దృష్టిసారించామని, చర్చల్లో పురోగతి సాధిస్తే.. కాల్పుల విరమణను పొడిగించాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ వారాంతంలో తదుపరి చర్చలు జరగవచ్చని తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదని ట్రంప్ పునరుద్ఘాటించారు. శుద్ధి చేసిన యురేనియం నిల్వలను తమకు ఇచ్చేందుకు అది అంగీకరించిందన్నారు. ఇది గొప్ప విషయంగా అభివర్ణించారు. దీంతో త్వరలో జరగనున్న చర్చలు సానుకూలంగా ఉండవచ్చని ఆశాభావం వ్యక్తంచేశారు. లెబనాన్- ఇజ్రాయెల్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ట్రంప్ స్వయంగా ఈ కాల్పుల విరమణను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా తాను ఇప్పటివరకు 9 యుద్ధాలు ఆపానంటూ మరోసారి పాత పాట పాడారు. ఇది తనకు దక్కిన గౌరవమని పేర్కొన్న ఆయన.. తాను ఆపే యుద్ధాల్లో ఇది పదోది కాబోతోందంటూ 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టిన విషయం తెలిసిందే.

## రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్‌గా మరోసారి హరివంశ్

న్యూఢిల్లీ :రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయన ఉపసభాపతి బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ డిప్యూటీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అనుభవం రాజ్యసభకు ఎంతో అవసరమని అన్నారు. ఆయన అందరినీ కలుపుకుని వెళ్లాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. హరివంశ్ నేతృత్వంలో సభ మరింత శక్తిమంతం అవుతుందని అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా నూతన ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రతిపక్షానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన అందరి వాడని అన్నారు. ఇటీవల ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయనను రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేశారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**చెన్నై** :తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.

## సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఆర్టిజన్ల సమస్యలపై మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. విద్యుత్ సంఘాల నేతలు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలు చేస్తుంది, వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోతుందని జేఏసీ నాయకులకు డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆర్థిక భారం లేకుండా మానవీయ కోణంలో పరిష్కరించగలిగే సమస్యలపై ఆర్టిజన్ల జేఏసీతో ట్రాన్స్కో సిఎండి చర్చలు జరుపుతారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. చర్చల్లో ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల కో చైర్మన్లు చంద్రారెడ్డి, శ్రీధర్ గౌడ్, చందర్ సింగ్ ఠాకూర్, వైస్ చైర్మన్ సంతోష్, కోశాధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల పాటు ఏం చేశారు?

**అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు**

**ఇప్పుడే పాదయాత్ర ఎందుకనో?**

**కేటీఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత**

హైదరాబాద్ :పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు.ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు.

# మోదీ సర్కారుకు భారీ షాక్

ఓటింగ్ జరిగింది. 131 వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవ సరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోదీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

**రెండు బిల్లులు వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించిన కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు**

రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయినందున మిగతా 2 బిల్లులనూ వెనక్కి తీసుకుంది కేంద్రం. ఈ మేరకు రెండు బిల్లులనూ వెనక్కి తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. అనంతరం లోక్‌సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు.

# తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్- పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.

**తేజస్వీ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ సీరియస్**

బీజేపీ యువ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటులో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అంశంపై ఆయన ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేసారు. లోక్‌సభ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో తేజస్వి సూర్య చిక్కుల్లో పడ్డారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయనపై ఢిల్లీలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఫిర్యాదు నమోదైంది. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన ప్రక్రియను పాకిస్థాన్ ఏర్పాటుతో లేదా దేశ విభజనతో పోల్చడం అత్యంత హేయమని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. వందలాది మంది బలిదానాలు, దశాబ్దాల పోరాటం తర్వాత సిద్ధించిన తెలంగాణను ఇలా అవమానించడం రాష్ట్ర ప్రజల భావాలను గాయపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు వేదికగా ఓ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, ఓ రాష్ట్రం పట్ల ఇంతటి వివక్షతో మాట్లాడటం సరికాదని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్యపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పోలీసులను కోరారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఓ చారిత్రక ఘట్టాన్ని తక్కువ చేసి చూపడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. 'తెలంగాణ అంటే పోరాటాల గడ్డ' అని.. అలాంటి పవిత్రమైన ఉద్యమ ఫలితాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం తేజస్వి సూర్య అజ్ఞానానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఆయన వెంటనే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో కూడా ఎంపీ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

**పార్లమెంట్ ముందు ఎంపిల నిరసన**

పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు పట్టుకుని బైఠాయిచారు. తెలంగాణ ఏర్పాటును భారత్ – పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ భాజపా ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని అవమానించవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు.

# దేశ చరిత్రలో మైలురాయి



న్యూఢిల్లీ :ఇవాళ జాతీయ విపత్తును నివారించిన రోజు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య శక్తులు, ప్రతిపక్షాలు కలిసి జాతీయ విపత్తును నివారించాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జాతీయ విపత్తును అడ్డుకున్నారు. దేశ చరిత్రలో సువర్ణదినంగా ఇవాళ గుర్తుండిపోతుంది. నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన మిత్రపక్షాల నేతలకు ధన్యవాదాలు అని రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోయే ఒక మరపురాని రోజని సీఎం అభివర్ణించారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంపై రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ బిల్లులను 'నల్ల బిల్లులు'గా పేర్కొంటూ.. వీటిని ఓడించేందుకు కఠిన పరిస్థితుల్లోనూ సాహసంతో నిలబడినందుకు విపక్ష కూటమిలోని మిత్రపక్షాల నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులందరినీ సీఎం రేవంత్ రెడ్డి పేరుపేరునా ప్రస్తావించారు. వీరిలో ఎం.కే. స్టాలిన్ తమిళనాడు, మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్, అఖిలేశ్ యాదవ్, ఉత్తర్ ప్రదేశ్ శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే (మహారాష్ట్ర), లాలు ప్రసాద్ యాదవ్ బిహార్ ,హేమంత్ సోరెన్ జార్ఖండ్, అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ వీరితో పాటు ఫరూఖ్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, కమ్యూనిస్ట్ పార్టీల నాయకులకు కూడా ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రకటన జాతీయ రాజకీయాల్లో తెలంగాణ పోషిస్తున్న క్రియాశీలక పాత్రను స్పష్టం చేస్తోంది. ఈ బిల్లు వీగిపోవడం కేంద్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బగా విపక్షాలు భావిస్తున్నాయి. దక్షిణాది నుంచి రేవంత్ రెడ్డి జాతీయ స్థాయి మిత్రపక్షల నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమవ్వడం శుభ పరిణామమని సీఎం అభిప్రాయపడ్డారు.

## మా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దు

ఏప్రిల్ 20, తెల్లవారుజామున 3:00 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3:00 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22న ఉదయం 9:30 నుంచి ఏప్రిల్ 25న రాత్రి 9:30 గంటల వరకు సుదీర్ఘ కాలానికి ఈ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని 'నోటీసెస్ టు ఎయిర్‌మెన్' (ఔొంట), 'మారిటైమ్ అడ్వైజరీస్' లాంటి హెచ్చరికలు జారీ చేయడం దేశాల మధ్య సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే ఇరుదేశాలు ఒకేసారి ఈ నోటమ్‌లు ప్రకటించడం విశేషం.పాక్ 200 కిలోమీటర్ల మేర ఈ జోన్‌ను ప్రకటించగా, దానికి రెట్టింపుగా భారత్ 400 కిలోమీటర్ల క్షిపణుల విన్యాసం కోసం జోన్‌ను ప్రకటించింది. అయితే సరిహద్దు దేశాలు తరచూ ఇలాంటి క్షిపణుల ప్రయోగాలు నిర్వహిస్తూనే ఉంటాయి.

**రాహుల్ ద్వంద్వ పౌరసత్వం**

## కేసు నమోదు చేయండి

న్యూఢిల్లీ : ద్వంద్వ పౌరసత్వం ఆరోపణలకు సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరపాలని అక్కడి లఖ్‌నవూ బెంచ్ ఉత్తర్వులిచ్చింది. ఈ కేసు దర్యాప్తును ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని లేదంటే.. ఒక కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని పేర్కొంది. రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై కొన్నేళ్లుగా వివాదం నలుగుతూనే ఉంది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి, కర్ణాటకకు చెందిన భాజపా కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ డిమాండ్ చేస్తున్నారు. బ్రిటన్‌లో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు స్వామి తెలిపారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి ఆ దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందన్నారు. అలా చేయకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌరసత్వ చట్టం, 1955ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఇదే అంశంపై గతంలో కేంద్రానికి కూడా లేఖ రాశారు. మరోవైపు, రాహుల్ గాంధీ పౌరసత్వానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయని విఘ్నేశ్ చెబుతున్నారు. ఈ క్రమంలోనే న్యాయస్థానాలను ఆశ్రయించారు. పౌరసత్వానికి సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం తనకు లేదంటూ లఖ్‌నవూలోని ప్రత్యేక ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు గతంలో శిశిర్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దాంతో అతడు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే తాజా ఆదేశాలు వెలువడ్డాయి.

## ఇండోనేసియాలో హెలికాప్టర్ కుప్పకూలి..

జకార్త :హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఇండోనేసియాలోనిపశ్చిమ కాళీమంతన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకొంది. దాని శకలాల గుర్తింపు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. "ఎయిర్ బస్ హెచ్-130 గురువారం మెల్వాయ్‌లో టేకాఫ్ అయిన కొంత సమయానికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌రూంతో సంబంధాలు తెగిపోయాయి. ఓ కొండపై దట్టమైన అటవీ ప్రాంతంలో హెలికాప్టర్ సిగ్నల్ మిస్ అయింది. టేకాఫ్ అయిన ప్రాంతానికి మూడు కిలోమీటర్ల దూరంలో రెస్క్యూ బృందం హెలికాప్టర్‌తోక భాగాన్ని గుర్తించింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లో ఉన్న ఇద్దరు సిబ్బంది, ఆరుగురు ప్రయాణికులు అక్క డికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సిఉంది" అని అధికారులు పేర్కొన్నారు.



# 4.30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి



పంటకు సంబంధించిమొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.× 2014-15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలియజేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ పోషకాహార బియ్యాన్ని పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్‌ల పరిధిలో పంపిణీ చేసేవారని... ఇటీవల దానిని నిలిపివేసినందున వెంటనే దానిని పునః ప్రారంభించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై ఎలాంటి ప్రభుత్వానికి దురుద్దేశ్యం లేదు

ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలం గాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ

హైదరాబాద్ :కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుతుపవనాలకు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

# యువత సాకులు చెప్పొద్దు

**హెల్మెట్ వాడకున్నా నా జుట్టు ఊడిపోయింది: డీజీపీ శివధర్ రెడ్డి**

**హైదరాబాద్** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఐదో రోజు ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లోని నాగోల్ బాబు జగ్జీవన్ రామ్ డ్రైవింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితంలో రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత కీలకమని, చిన్న చిన్న పొరపాట్ల వల్లే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత కోసం ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ కేర్ అనే '4ఇ'ల సూత్రాన్ని పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వారికి .25 వేల రూపాయల నగదుతో కూడిన 'రహవీర్' అవార్డును ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ గజ్వేల్‌లోని మహతి ఆడిటోరి యంలో జరిగిన సదస్సు ల్లో



డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి పాల్గొని వాహనదారులకు దిశానిర్దేశం చేశారు. మనం ఆలోచించే లోపే ప్రమాదం జరిగిపోతుందని, ఆ సమయంలో రియాక్షన్ టైమ్ కూడా ఉండదని, అందుకే నిరంతర అప్రమత్తత అవసరమని డిజిపి స్పష్టం చేశారు. హైవేలపై ఎల్లప్పుడూ ఎడమ వైపు ట్రాక్ లోనే ప్రయాణించాలని, కేవలం ఓవర్‌టేక్ సమయంలో మాత్రమే కుడి వైపునకు వెళ్లి, వెంటనే తిరిగి ఎడమ వైపునకు వచ్చేయాలని సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన ర్యాలీలో రాష్ట్ర జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్రా పాల్గొని ప్రసంగించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించగలమని, ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు నిబంధనలు పాటిస్తామని తీర్మానాలు చేయడం శుభపరిణామన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా రోడ్డు భద్రత లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు మిన్నంటాయి. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హెల్మెట్ ధరించే వాహనదారులకు ఉచితంగా ఐపీఎల్ మ్యాచ్ చూపిస్తామని వినూత్న ప్రకటన చేశారు. వికారాబాద్‌లో అదనపు డీజీపీ స్వాతి లక్రా, కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా రోడ్డు భద్రతతో పాటు యాంటీ డ్రగ్ అవేర్‌నెస్‌పై అవగాహన కల్పించారు. నల్లగొండ మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతను వివరించారు. ఖమ్మంలో అడిషనల్ డీసీపీల ఆధ్వర్యంలో 15 స్టేషన్ల పరిధిలో డ్రైవర్లకు సీపీఆర్ శిక్షణ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెంలో ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ అంకిత్ గిరిజన యువతకు హెల్మెట్లు పంపిణీ చేశారు. వనపర్తిలో ఐజీపీ గజరావు భూపాల్, సిరిసిల్లలో ఐజీపీ రమేష్ నాయుడు డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్ శిక్షణను పర్యవేక్షించారు. రామగుండంలో యమధర్మ రాజు వేషధారణతో ప్రజలను ఆలోచింపజేయగా, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా సీపీఆర్ ప్రాక్టికల్ ట్రైనింగ్‌లో పాల్గొన్నారు. మహబూబ్ నగర్, జగిత్యాల, సంగారెడ్డి, కామారెడ్డి, గద్వాల జిల్లాల్లోనూ కలెక్టర్లు, ఎస్పీల ఆధ్వర్యంలో వినూత్న ప్రచారాలు నిర్వహించి అరైవ్ అలైవ్ కార్యక్రమం ఐదో రోజున ప్రజల్లో రోడ్డు భద్రత అవగాహనను కల్పించారు.

# పెరుగుతున్న ఊపిరితిత్తుల మరియు వంశపారంపర్య క్యాన్సర్ల ముప్పు



**- ముందస్తు స్క్రీనింగ్ మరియు అత్యాధునిక చికిత్సలు అవసరం**

**హైదరాబాద్ మన వెలుగు ప్రతినిధి:-**
ఒకప్పుడు ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటే కేవలం ధూమపానానికి మాత్రమే సంబంధించిందని భావించేవారు. కానీ, ప్రస్తుతం ధూమపానం చేయని వారిలో మరియు యువతలో కూడా ఈ వ్యాధి ఎక్కువగా నిర్ధారణ అవుతుండటం వైద్య నిపుణులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీనితో పాటు, జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే వంశపారంపర్య క్యాన్సర్లు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. ఇవితరచుగా వ్యాధి తీవ్రమయ్యే దశ వరకు గుర్తించబడవు. మారుతున్న జీవనశైలి, పర్యావరణ కారకాలు మరియు జన్యు ఉత్పరివర్తనలు **(Genetic Mutations)** ఈ వ్యాధుల పెరుగుదలకు కారణమవుతున్నాయని సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్య నిపుణులు చెప్పారు. దీనివల్లఅవగాహన, ముందస్తు గుర్తింపు మరియు సరైన సమయంలో చికిత్స అందడం గతంలో కంటే ఇప్పుడుమరింత కీలకంగా మారింది. ఆంకాలజీ విభాగంలో వస్తున్న అధునాతన పద్ధతులు క్యాన్సర్ నిర్ధారణ మరియు చికిత్సలో, ముఖ్యంగాఊపిరితిత్తుల క్యాన్సర్ విషయంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చింది. నెక్స్ట్-జనరేషన్ సీక్వెన్సింగ్(**NGS**) మరియు పాలిమరేజ్ చైన్ రియాక్షన్ **(PCR)** వంటి అత్యాధునిక రోగనిర్ధారణ సాధనాలు ఇప్పుడుక్యాన్సర్ వ్యాప్తికి కారణమయ్యే జన్యు ఉత్పరివర్తనలను ఖచ్చితంగా గుర్తించడానికి వీలు కల్పిస్తున్నాయి. ఈ సాంకేతికతలు ముందస్తు గుర్తింపులో సహాయపడటమే కాకుండా, వ్యక్తిగతీకరించిన చికిత్సప్రణాళికలను రూపొందించడంలో మార్గనిర్దేశం చేస్తాయి. 'లిక్విడ్ బయాప్సీ' అని పిలువబడే ఒక సాధారణరక్త పరీక్ష, మినిమల్లీ ఇన్వాసివ్ మరియు సమర్థవంతమైన స్క్రీనింగ్ సాధనంగా ఉద్భవిస్తోంది. ఇదిజన్యుపరమైన ముప్పు ఉన్న కుటుంబ సభ్యులకు ముందస్తు స్క్రీనింగ్ మరియు నివారణ సంరక్షణనుఅందించడానికి సహాయపడుతుంది.తీవ్రమైన దశలోఉన్న ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స పద్ధతులు ఇప్పుడు సాధారణ కీమోథెరపీకి మించిఅభివృద్ధి చెందాయి. నేడు, టార్గెటెడ్ థెరపీ మరియు ఇమ్యునోథెరపీలు పేషెంట్ల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయి. టార్గెటెడ్ థెరపీ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలపై దృష్టి సారిస్తుంది, కాగా ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. సాంప్రదాయ చికిత్సలు పరిమితంగా ఉన్న తీవ్రమైన దశలలో ఈ చికిత్సలు విశేషంగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ విషయం గురించి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్. డాక్టర్ హరీష్ కంచర్ల (కన్సల్టెంట్-సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ మరియు హెమటో-అంకాలజిస్ట్) మాట్లాడుతూ, "ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల ప్రొఫైల్లో గణనీయమైన మార్పును మేము చూస్తున్నాము, ధూమపానం చేయని వారు మరియు యువకులు కూడా ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యంగా వంశపారంపర్య క్యాన్సర్లలో జన్యుపరమైన కారకాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎన్జీఎస్ **(NGS)** మరియు పీసీఆర్ **(PCR)** వంటి అధునాతన నిర్ధారణ పద్ధతులు, టార్గెటెడ్ థెరపీ మరియు ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు అందుబాటులోకిరావడంతో, మేము ఇప్పుడు మరింత వ్యక్తిగతీకరించిన మరియు సమర్థవంతమైన చికిత్సలనుఅందించగలుగుతున్నాము. ముఖ్యంగా, సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తు స్క్రీనింగ్ చేయడం వలనలక్షణాలు కనిపించకముందే ముప్పు పొంచి ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు, ఇది చికిత్స ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది." అని అన్నారు. సమగ్రమైన మరియు వ్యక్తిగతీకరించిన చికిత్సను అందించడానికి అత్యాధునిక సాంకేతికతలనునిపుణులైన క్లినికల్ నైపుణ్యంతో సమన్వయం చేస్తూ యశోద హాస్పిటల్స్ క్యాన్సర్ సంరక్షణలోఅగ్రగామిగా కొనసాగుతోంది. వంశపారంపర్య క్యాన్సర్ల పట్ల అవగాహన పెంచాలని హాస్పిటల్ సూచిస్తోంది.కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్న వ్యక్తులు సకాలంలో స్క్రీనింగ్ మరియు జన్యుపరమైన కౌన్సెలింగ్
చేయించుకోవాలని ప్రోత్సహిస్తోంది, ఇది ముందస్తు గుర్తింపు మరియు నివారణలో కీలక పాత్ర పోషిస్తుంది. మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి:
సంజీవ్ కుమార్ పి
అసిస్టెంట్ మేనేజర్
7337356726

యశోద గ్రూప్ గురించి
యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు
నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం మరియు బలమైన యాజమాన్యం
కింద, యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే 'సెంటర్ ఆఫ్
ఎక్సలెన్స్'గా ఎదిగింది. పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా, అరుదైన మరియు క్లిష్టమైన ప్రక్రియల కోసం
సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ, యశోద గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునిక
రోగనిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందిస్తోంది.
హైదరాబాద్లోని యశోద హాస్పిటల్స్కు సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్ మరియు హైటెక్ సిటీలలో 4
స్వతంత్ర ఆసుపత్రులు ఉన్నాయి, వీటిలో మొత్తం 4000 బెడ్ల సామర్థ్యం ఉంది. నాణ్యత, అద్భుతమైన సేవలు మరియు పేషెంట్ల పట్ల సానుభూతిని నిరంతరం కొనసాగిస్తూ, యశోద గ్రూప్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను తక్కువ ధరలకే అందిస్తోంది. ఇందులో భాగంగానే అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సలను. సైతం సామాన్యులకు అందుబాటులోకి తీసుకువస్తోంది.

# పదేండ్లయినా ప్రజల గుండెల్లోనే..

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

**- ఘనంగా దండి భాస్కర్ పదవ వర్ధంతి వేడుకలు**

**ఖమ్మం రూరల్ మన వెలుగు ప్రతినిధి:**
దండి భాస్కర్ భౌతికంగా మన మధ్య లేక పదేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలో గల ఆయన స్మారక స్తూపం వద్ద పదవ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్రబాబు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ దండి భాస్కర్ ఎంతో ధైర్యశాలి అని, ఎంతటి విపత్తు వచ్చినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొనే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.జర్నలిస్టుగా కూడా భాస్కర్ ప్రజల గొంతుకగా పనిచేస్తూ అధికారులను తన రాతలతో మేల్కొల్పే వారని తెలిపారు. దళితులు, బడుగు బలహీన వర్గాల పక్షాన భాస్కర్ ఓ వేగుచుక్కలా, నోటిలో నాలుకలా ఉండేవారని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా "భాస్కర్ అన్నకు చెప్పుకోవాలి" అనే స్థాయిలో ప్రజల నమ్మకాన్ని పొందిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించినప్పుడే మనం అర్పించే నిజమైన ఘన నివాళి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నగర కార్యదర్శి జానీ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు యానాది సాంబశివరెడ్డి, మేకల శ్రీనివాసరావు, మెడకంటి చిన్న వెంకటరెడ్డి , పగడాల మల్లేష్ , బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మోహన్ రావు, ఉన్నం రంగారావు, బానోతు రామకోటి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పోటు కళావతి, ఏపూరి లతా దేవి, సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ, ప్రజాపక్షం దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఖమ్మం రూరల్ మండల విలేకరులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు,





ఉపేందర్, రంగారావు, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, నాగరాజు, అశోక్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## 19వ డివిజన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మన వెలుగు ప్రతినిధి, ఖమ్మం:**
19వ డివిజన్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనారోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపశమనం కలిగిస్తున్నదని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం సహాయం అందిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, మల వెంకట్, కన్నెబోయిన ముత్తయ్య, కొలికి పోగు రమేష్, యాదవ్ నరేష్, డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దైవానుగ్రహంతోనే... మానసిక ప్రశాంతతా

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**



**జవహర్ నగర్,మనవెలుగు ప్రతినిధి :** దైవానుగ్రహంతోనే మానసిక ప్రశాంతతా కలుగుతుందని, ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో పయనించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ లోని అంబేద్కర్ నగర్ శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. అంబేద్కర్ నగర్ శివాలయానికి ఏళ్ళ చరిత్ర ఉందని, శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. 50 నెలలుగా ప్రతి అమవాస్య రోజు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అశోక్, బాలమల్లేష్, డీఎస్ఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పద్మారావు, కృష్ణ, యాదగిరియాదవ్, జర్నలిస్టులు శంకరాచారి, నర్సయ్య యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలోని పలు వార్డులలో ఫ్రైడే డ్రై డే ప్రోగ్రాం

**నాగారం,మన వెలుగు ప్రతినిధి:** ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం పలు వార్డులలో దోమల నియంత్రణ కోసం హెచ్ఎండిఏ అధికారులు శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఘట్కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణి ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా దోమల నియంత్రణ కోసం నివారణ చర్యలు వేగవంతం చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో వారు నాగారం డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్, దాయరకుంట ప్రాంతాలలో దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏంటమాలజీ విభాగం దోమల నివారణ చర్యలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా దోమ గుడ్డు నుండి లార్వా దశ వరకు మరియు పెద్ద దోమగా ఎలా మారుతుందో మొబైల్ వీడియోలు, ఫ్లిప్ బుక్స్ ద్వారా వివరించారు. ఏంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ, ప్రజలకు తగిన సూచనలు అందించారు. ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకులు, డ్రమ్ములు, కూలర్లు, పాత టైర్లు, పూల కుండీలు, కొబ్బరి బొండాలు మరియు ఇతర నిరుపయోగ వస్తువులలో నిల్వ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
అలాగే కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలలో కాలనీ సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు, ఎంఎంసి అధికారుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం జరుగుతోందన్నారు.
ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ.. దోమల నివారణ ప్రతి పౌరుని బాధ్యత అని దోమల రహిత నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి తమ ఇళ్లలో, పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆమె





పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ, ఎస్ డబ్ల్యు ఎం శ్రీనివాస్, ఏఈ చంద్రశేఖర్, ఏంటమాలజీ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుంద్రా గ్లోబల్‌లో ఉద్యోగావకాశాలు

**- ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో**

**క్యాంపస్ నియామకాలు ఘన విజయం**





**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి :** ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఖమ్మం కు చెందిన సుంద్రా గ్లోబల్ సంస్థ **GIS** భౌగోళిక సమాచార వ్యవస్థ ఇంజనీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ నియామకాలలో ఎంపికైన విద్యార్థులకు నెలకు ?15,000 జీతం అందించనున్నట్లు కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ క్యాంపస్ నియామక కార్యక్రమం ద్వారా మా విద్యార్థినులు మంచి సంస్థలో ఉద్యోగ అవకాశాలు పొందడం ద్వారా మిగతా విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమని, గ్రామీణ ప్రాంతాల మహిళా విద్యార్థులను సాంకేతికంగా, నైపుణ్యంగా అభివృద్ధి చేసి, వారికి స్వయం ఉపాధి మరియు గౌరవప్రదమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్ అవకాశాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థినులు తమ బాధ్యతలను అర్థం చేసుకుని, క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తూ తమ వృత్తి జీవితంలో ముందుకు సాగాలని, ఈ అవకాశాన్ని మరింత అభివృద్ధి దిశగా మలచుకోవాలని తెలిపారు.మొత్తం 45 మంది హాజరైతే 20మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ నియామక కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులుగా ప్రాజెక్ట్ డెలివరీ మేనేజర్ బి. విజయ్ పాల్, ఆపరేషన్స్ మేనేజర్ జి. శ్యామ్, హెచ్.ఆర్ మేనేజర్, హెచ్.కే. జెస్సీ హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ బి. విజయ్ పాల్ మాట్లాడుతూ, జిఐఎస్ ఇంజనీర్ అనేది జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ **(GIS)** సాఫ్ట్‌వేర్, డేటాబేస్‌లు మరియు అప్లికేషన్‌లను డిజైన్ చేయడం, అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తారని తెలిపారు. స్పేషియల్ డేటాను విశ్లేషణ మరియు విజువలైజేషన్ కోసం ఉపయోగించడం, +×ూ వర్క్‌ఫ్లోలను రూపొందించడం, ఆటోమేషన్ చేయడం, మరియు ఇతర సిస్టమ్స్‌తో సమన్వయం చేయడం ఈ ఉద్యోగంలో ముఖ్యమైన భాగమని చెప్పారు. అలాగే **ArcGIS, QGIS** మరియు ూయీ వంటి టూల్స్‌పై నైపుణ్యం అవసరమని వివరించారు.ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుంటూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం మరియు నిరంతర అభ్యాసం విజయానికి మూలాధారాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్ రెస్పాన్స్‌పై అవగాహన కార్యక్రమాలు











**కల్లూరు మన వెలుగు ప్రతినిధి:** అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో వియం బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలో గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వియం బంజారా వైద్య బృందం సమక్షంలో సీపీఆర్, ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్ నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమ్ వంటి అంశాలపై వివరించారు. రహదారి భద్రతపై హెల్మెట్, సీటుబెల్టు వినియోగం ప్రాధాన్యతను వివరించి, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ వినియోగంతో డ్రైవింగ్ ప్రమాదకరమని, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఆర్ఐ, ఎస్సై వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు. అదేవిధంగా కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాల గ్రామంలో ఎస్సై హరిత ఆధ్వర్యంలో గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు వైద్య బృందం సమక్షంలో సీపీఆర్, ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్ నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమ్ వంటి అంశాలపై వివరించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీటుబెల్టు వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ప్రాముఖ్యతను తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం ప్రమాదకరమని, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ సర్పంచ్ వేణు కృష్ణ, కల్లూరు సిహెచ్సీ వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, వాహనదారులు పాల్గొన్నారు.

# జి.జి.హెచ్. బెడ్ సైడ్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**- ఎస్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య..**






**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి** : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలలలో శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని శ్రాూ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య.. డిమాండ్ చేశారు... ఏజెన్సీలుగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు తమ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు..2022 న రాష్ట్రవ్యాప్తంగా వేతనములు ప్రతి కార్మికుడికి 15,600/- జీవోను రిలీజ్ చేసిందనీ, కానీ సదరు కాంట్రాక్టర్లు జిల్లాల వారీగా, ఏరియాల వారీగా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు మొత్తం నెల వేతనం ? 10,000/-ఢ ?11,000/- మాత్రమే ఇస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి శానిటేషన్, పేషెంట్ కేర్ , సెక్యూరిటీ, సూపర్వైజర్ ప్రభుత్వ ఆస్పటల్ నందు పనిచేస్తున్న 17000 మంది కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు.. ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ఇంటిగ్రేట్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ సిస్టం ద్వారా కనీస వేతనం 26,000/- ఇవ్వాలి అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్ డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్, నుండి ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ లోనికి విలీనం చేయాలనీ, కనీస వేతనం 26,000/- అమలు చేయాలని, ప్రతి కార్మికునికి జీతం నేరుగా ప్రభుత్వం నుంచిఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ద్వారా ఇవ్వాలన్నారు. ప్రతి కార్మికునికి ఎంప్లాయిస్ షేర్ పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలని, ఈ ఎస్ ఐ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, జీతాలు ప్రతినెల ఐదో తేదీ లోపల చెల్లించాలనీ కోరారు.మహిళా కార్మికులకు వేతనంతో కూడుకున్న నెలసరి సెలవుఢ ప్రసూతి సెలవులు ఇవ్వాలని, కార్మికులు డ్యూటీకి వచ్చేటప్పుడు లేదా డ్యూటీ నుండి తిరిగి ఇంటికి వెళ్ళేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగి మరణించినచో ఆకుటుంబానికి ప్రమాద బీమా కింద లి?10,00,000 అందజేసి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెడ్ సైడ్ కాంటాక్ట్ విధానాన్ని తీసివేసి తెలంగాణ రాష్ట్రంలో డి ఎం ఈ, అండ్ టీవీవి శాఖలో పనిచేస్తున్న శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని, అప్గ్రేడ్ అయిన హాస్పిటల్స్ లో సరిపోయే అంత సిబ్బందిని తీసుకొని పని భారం తగ్గించాలన్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కానీ యెడల మే 25న 33 జిల్లాలలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్ శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులందరూ హైదరాబాద్ లో జరిగే మహాధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి నాగరాజు, హైదరాబాద్ సెంటర్ గాంధీ హాస్పిటల్ ఎస్ పి ఎస్ లీడర్ ఆనంద్ , మురళి, రమణ అక్క , అనిల్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడల్లో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రభంజనం




**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో తమ అసాధారణ ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో పాఠశాల పేరును మారుమోగించారు. ఈ నెల 6 నుండి 13వ తేదీ వరకు జరిగిన అండర్-14 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పతకాలతో తిరిగి రావడంతో పాఠశాలలో సందడి నెలకొంది. చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో విద్యార్థులు శ్యామ్, జశ్వంత్ సాయి, మరియు జాసిక్ తమ కృషి, పట్టుదలతో ఆడి ద్వితీయ స్థానాన్ని (రన్నరప్) కైవసం చేసుకున్నారు. టచ్ రగ్బీ విభాగంలో శశాంక్, హృతిక్ చంద్ర, మహిదర్, శ్రీకర్ మరియు సాత్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ గారు మరియు డైరెక్టర్ నీలిమ గారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో కేవలం పుస్తక పఠనమే కాకుండా, క్రీడలు కూడా ఒక అంతర్భాగం కావాలి. చదువు మేధస్సును పెంచితే, క్రీడలు శారీరక దృఢత్వాన్ని మరియు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి. డైరెక్టర్ నీలిమ గారు మాట్లాడుతూ క్రమశిక్షణ మరియు పట్టుదల"క్రీడల్లో గెలుపోటముల కంటే పట్టుదలతో పోరాడటం ముఖ్యం. నేడు జాతీయ స్థాయిలో రాణించిన ఈ విద్యార్థులు రేపు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు కోచ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# "కృషితో నాస్తి దుర్భిక్షం"

**- నిత్య సేవలో కె.పి ధైర్యసాహసాల చరిత్ర...**

**- కల్లూరు మండల యువకుడు కృష్ణ ప్రసాద్‌కు జాతీయ స్థాయి గౌరవం**






**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి** :
"కృషితో నాస్తి దుర్భిక్షం" అనే నానుడిని నిజం చేస్తూ కృష్ణ ప్రసాద్ తన జీవితం ద్వారా చూపించాడు. కష్టపడి పనిచేస్తే ఎలాంటి పరిస్థితులైనా అధిగమించవచ్చని, సేవకు ఎప్పుడూ విలువ ఉంటుందని ఆయన కథ చెబుతోంది. ప్రజల ప్రాణాలను కాపాడడం ఒక వృత్తి మాత్రమే కాదు... అది ఒక బాధ్యత, ఒక అంకితభావం. ఆ బాధ్యతను నిబద్ధతతో, ధైర్యసాహసాలతో నిర్వర్తించిన వారికి సమాజం గౌరవం అందిస్తుంది. అలాంటి అరుదైన గౌరవం ఇప్పుడు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పాయపూర్ గ్రామానికి చెందిన యువ ఫైర్ సిబ్బంది గద్దె కృష్ణ ప్రసాద్‌కు దక్కింది. భారత ప్రభుత్వ హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ఢ హోం గార్డ్స్ వారు తెలంగాణ రాష్ట్ర ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ విభాగానికి చెందిన సిబ్బందికి "బ్రోంజ్ డిస్క్ మరియు ప్రశంసాపత్రం" పురస్కారాలను ప్రకటించారు. దేశవ్యాప్తంగా అత్యుత్తమ విధి నిర్వహణ, ధైర్యం, సేవాభావం కలిగిన సిబ్బందికి ఈ పురస్కారం ప్రత్యేకంగా ప్రదానం చేస్తారు. ఈ పురస్కారానికి తెలంగాణ నుంచి ఎంపికైన 10 మంది సిబ్బందిలో కల్లూరు మండల వాసి కృష్ణ ప్రసాద్ తో పాటు ఖమ్మం నుండి వాగదాని రాంబాబు (ఫైర్ ఫైటర్ టెక్నికల్) ఉండటం ఖమ్మం జిల్లాకు గర్వకారణం.

సాధారణ కుటుంబం నుంచి అసాధారణ ప్రయాణం
కృష్ణ ప్రసాద్ ఒక రైతు కూలి కుటుంబంలో జన్మించాడు. చిన్ననాటి నుంచే కష్టాలను చూసి పెరిగిన అతడు, జీవితంలో ఏదో సాధించాలని సంకల్పించాడు. ప్రభుత్వ పాఠశాలలోనే తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాడు. 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు కల్లూరు ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ ఖమ్మంలోని ఎస్ఆర్ ఢ బీజీఎన్ఆర్ కాలేజీల్లో చదివాడు. చదువుతో పాటు కష్టపడి ఎదగాలనే తపన అతనిలో ఎప్పుడూ కనిపించేది. 2011 ఆగస్టులో కానిస్టేబుల్ నోటిఫికేషన్ ద్వారా ఫైర్ సర్వీసులో చేరిన కృష్ణ ప్రసాద్, అప్పటి నుంచి తన వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావిస్తూ ముందుకు సాగుతున్నాడు.

**ప్రమాదాల్లో ప్రాణాలను పణంగా...నిరంతర సేవా దృక్పథం**
ఫైర్ సిబ్బంది అంటే ప్రమాదం ముందు అడుగు వేయాల్సినవారు. మంటలు ఎగసిపడుతున్నా, ప్రాణాలు సైతం పణంగా పెట్టి ముందుకు వెళ్లాల్సిందే. అలాంటి ఎన్నో క్లిష్ట సందర్భాల్లో కృష్ణ ప్రసాద్ తన ధైర్యాన్ని చాటుకున్నారు. 2012లో మధిర కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం సమయంలో ఆయన విధుల్లో పాల్గొన్నారు. ఆ ఘటనలో సహచర సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం ఆయనను తీవ్రంగా కలచివేసింది. అయినా వెనకడుగు వేయకుండా సేవను కొనసాగించారు. 2013లో ముదిగొండలోని మిర్చి ఆయిల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మంటలను అదుపులోకి తెచ్చే క్రమంలో ధైర్యసాహసాలు ప్రదర్శించారు. 2018లో ఖమ్మంలోని ఫర్నిచర్ షాప్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 12 మంది సిబ్బంది, 8 మంది కస్టమర్లు చిక్కుకుపోయిన సమయంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారు. ఇది అతని కెరీర్‌లో అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌గా గుర్తింపు పొందింది. 2022లో కల్లూరు ప్రధాన కేంద్రంలోని మెడికల్ షాప్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కూడా ఆయన పాల్గొన్నారు. 2024లో వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో మంటలను ఆర్పడంలో చురుకుగా వ్యవహరించారు. అదే ఏడాది ఖమ్మం జిల్లాలో వచ్చిన వరదల సమయంలో ప్రజలను రక్షించేందుకు ఫైర్ సిబ్బంది చేసిన సేవల్లో ఆయన కీలకంగా నిలిచారు. 2026లో మధిర కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంలో కూడా తన అనుభవాన్ని వినియోగించి కీలక పాత్ర పోషించారు.

**సేవకు గుర్తింపు... రాష్ట్రానికి గౌరవం**
కృష్ణ ప్రసాద్ లాంటి సిబ్బంది వల్లే ఫైర్ సర్వీసులకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారం అందించడం అతని కృషికి న్యాయం చేసినట్లే. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్ పురస్కార గ్రహీతలను అభినందించారు. ఈ గౌరవం సిబ్బందికి మరింత నిబద్ధతతో పని చేయడానికి, ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంచడానికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌ల ప్రోత్సాహం - కుటుంబ సభ్యుల ఆనందం**
డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌ల ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతోనే తాను ఈ జాతీయ స్థాయి పురస్కారం అందుకున్నానని కృష్ణ ప్రసాద్ తెలిపారు. తాను సాధించిన ఈ విజయంపై ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, సహచర సిబ్బంది, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన యువకుడు తన కృషితో జాతీయ స్థాయి గౌరవం అందుకోవడం ఎంతో మంది యువతకు ప్రేరణనిస్తుందని కల్లూరు మండల వాసులు పేర్కొంటున్నారు. ప్రాణాలను కాపాడే వృత్తిలో ఉన్న ప్రతి సిబ్బంది ఒక నిజమైన హీరోనే. అలాంటి హీరోలలో ఒకరిగా నిలిచిన కృష్ణ ప్రసాద్ పేరు ఇప్పుడు రాష్ట్రం గర్వంగా చెప్పుకునే స్థాయికి ఎదిగినారు.

# క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ పట్ల అవగాహన కల్పించిన కార్పొరేటర్ షేక్ మక్బూల్..







**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి :** ఖమ్మం నగరంలో ఉన్న ముస్తఫా నగర్ యు పి హెచ్ సి నందు శుక్రవారం జరిగిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ ప్రారంభించారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయం ముఖద్వార క్యాన్సర్ నివారణకు సంబంధించినదనీ, వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతను ఆయన ప్రతి ఒక్కరికి వివరించారు.. 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా యు పి హెచ్ సి నందు వ్యాక్సిన్ వేసుకోవాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమేష్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు

**- పనులు ఆపానంటున్న బిల్డింగ్ ఓనర్**



**కొత్తగూడెం, మన వెలుగు ప్రతినిధి** : భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణం 60 డివిజన్ లోని ఓ ప్రయివేట్ భవంతి పై ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కూలిలైన్ నాయకులు, స్థానికులు ఆందోళన చేపట్టారు. సదరు భవనంలో ఏర్పాటు చేస్తున్న సెల్ ఫోన్ టవర్కు సంబంధించిన సామాగ్రిని అడ్డుకుని ఆ టవర్ ఏర్పాటు చేస్తున్న అపార్ట్మెంట్ ను దిగ్బంధనంచేశారు. గత వారం నుండి జరుగుతున్న ఆందోళనకు స్థానిక కార్పొరేటర్ తరపున భీమా మాట్లాడుతు సెల్ టవర్ నిర్మిండాన్ని వ్యతిరేకిస్తు స్థానికులు చేస్తున్న ఆందోళనకు తాము మద్దతుగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ చుట్టుపక్కల అంగన్వాడీతో పాటుగా పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటున్నారని, తరగతి గదులకు తక్కువ దూరంలో ఈ టవర్ నిర్మాణం చేపట్టడంతో విద్యార్థులతోపాటు స్థానికుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టవర్ నిర్మాణం వద్దంటూ ప్రభుత్వ అధికారులు , కలెక్టర్ అంకిత్ ల దృష్టికి తీసుకెళ్లినా టవర్ నిర్మాణ పనులు మాత్రం ఆపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ పనులు ఆపకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

# హట్టాసంగా దివ్య చందనగోష్ఠి పూజ

**- శ్రీరామ దీక్షా ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో**

**- "చందనగోష్ఠి అదిరింది రామా " -**



**భద్రాచలం, మన వెలుగు ప్రతినిధి** : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో శ్రీ దివ్య చందనగోష్ఠి పూజ జరిగినది. ఈ కార్యక్రమమునకు సుమారుగా 200 మంది శ్రీరామ దీక్షాపరులు మరియు శ్రీరామ భక్తులు పాల్గొన్నారు. స్వాములకు దేవస్థానం వారు అల్పాహారం ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గండేపల్లి హనుమంతరావు, కార్యదర్శి కోలె దామోదర్రావు,ఉపాధ్యక్షులు మురికిపూడి గోపి, బొల్లోజు జగన్మోహనాచారి, కోశాధికారి బెల్లంకొండ సత్యనారాయణ,వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నం వెంకటేశ్వర్లు (కొండబాబు), గౌరవ అధ్యక్షులు చక్రవర్తి, గౌరవ సలహాదారులుబోర్వెల్ రెడ్డి, దొడ్డిపట్ల సత్తిలింగం, కంభంపాటి సురేష్, సహాయ కార్యదర్శులు పాలడుగు వెంకట సతీష్, శ్రీరాం సాగర్, మిరియాల రమేష్, మరియు కార్యవర్గ సభ్యులు వెంకటరమణ (పున్నం), శేఖర్ రెడ్డి, నవ్య బేకరి నర్సింహ, అంకంపాలెం జంగారెడ్డిగూడెం పత్తి గంగరాజు, వెంకటరమణ ప్రిన్సిపల్ (వైజాగ్), రామాంజనేయులు (బుట్టాయిగూడెం), మరియు రామకృష్ణ, సీతారాంపురం తదితరులు పాల్గొన్నారు.



# "గోల్డెన్ అవర్"లో వైద్య సహాయం అందించి ప్రాణాలు కాపాడుదాం : అడిషనల్ డీసీపీ అడ్మిన్







**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి** : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి "గోల్డెన్ అవర్"లో సరైన వైద్య సహాయం అందిస్తే బాధితుడి ప్రాణాన్ని కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా "గోల్డెన్ అవర్ రెస్పాన్స్" శిక్షణా కార్యక్రమాన్ని వైరా మండలం, తాటిపుడి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిగా హాజరైన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం వంటి అత్యవసర సమయాల్లో బాధితుడికి దగ్గరగా ఉన్నవారు వెంటనే స్పందించి వైద్య సహాయం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని అన్నారు. అలా ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు నిలిపిన వారిని "రాహ్ వీర్‌లు'గా గుర్తించి 25 వేల రూపాయ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తోందన్నారు.అదేవిదంగా ప్రమాదాలు జరిగిన చోటుకురక్షించేందుకు వెళ్లే రహావీర్లకు కేసులు ఎదుర్కోవాల్సిన భయం లేదని స్పష్టం చేశారు. రహావీర్లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. పోలీసు, ఇతర శాఖలు నుంచి ఎలాంటి కేసులు ఉండవన్నారు.ప్రమాద సమయాల్లో ఆకస్మికంగా వచ్చే గుండెపోటు వచ్చినప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోతే, సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చుని, ఇది ఛాతీపై ఒత్తిడి కలిగించడం ద్వారా రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించే అత్యవసర ప్రక్రియని, సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు పెరుగుతాయన్నారు.ఈ సందర్భంగా సీపీఆర్ ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్, నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ సమయం గురించి శిక్షణ, అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు, పీహెచ్‌సీ డాక్టర్ పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమం

**- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**






**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి** :
రోడ్డు ప్రమాదం సమయంలో గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆస్పత్రికి తరలిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో సాధారణ ప్రజలు, విద్యార్థులతో కలిసి గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి, సీపీఆర్,ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్ నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమ్ మొదలైన వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..ప్రమాదం నుండి బాధితులను కాపాడినవారికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. నగదు సాయంతో పాటు ప్రశంసాపత్రం కూడా అందిస్తారు. రోడ్డు ప్రమాదంలో బాధితులను కాపాడేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని తెలిపారు.